# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 11-07-2016**

హరితహారం ప్రారంభం సందర్భంగా నల్గొండ జిల్లా ప్రజలకిచ్చిన మాటను ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిలబెట్టుకున్నారు. జిల్లాలో మూడు కాలువల వ్యవస్థల పునరుద్ధరణకు రూ. 350 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు చిన్ననీటి పారుదల శాఖ సోమవారం పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నల్గొండ జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి కెనాల్, బీబీనగర్ మండలం బునియాదిగాని కెనాల్, వలిగొండ మండలం ధర్మారెడ్డి కెనాల్ వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఉత్తర్వులు వెలువడ్డాయి. పిల్లాయిపల్లి కెనాల్ కు రూ. 45 కోట్లు, బునియాదిగాని కెనాల్ కు రూ. 40 కోట్లు, ధర్మారెడ్డి పల్లి కెనాల్ కు రూ. 38 కోట్లతో డిపిఆర్ తయారు చేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం స్వల్ప వ్యవధి టెండర్స్ పిలవాలని కృష్ణా బేసిన్ చిన్ననీటి వనరుల సి.ఇ.ని ప్రభుత్వం ఆదేశించింది.

**సిపిఆర్ఓ టు సిఎం**